Licenced to Post without Prepayment (PMG/VJ/PWPP/17/2009-11)

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు · స్థాపితం: 1930 · జీవన్మృతక: నెల్లూరు శ్రీరామమూర్తి

*Longest Living Newspaper in Telugu Journalism*

# జమీన్‌రైతు

సంపుటి: 80 • సంచిక: 44 • 16-10-2009 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

షైన్

సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల

డా॥ SK. మహమ్మద్ ఆలి

ఫోన్: 0861 - 2340032

కేర్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల

Professor, Endodontics

ఫోన్: 2303300

• ఎమ్మెల్యేలెంత రెచ్చగొట్టినా అధిష్టానంతో

# జగడానికి
# జగన్ జంకు!

పూర్తి కథనం 13వ పేజీలో...

బాలాజి వారి

దీపావళి టపాసుల స్పెషల్ ధమాకా ఆఫర్లు

MRP రూ. 740/- విలువల గల టపాసుల గిఫ్ట్‌బాక్స్ ఉచితం




బాలాజి ప్లాజా
మల్టీబ్రాండ్ మొబైల్ షోరూం
సర్కిల్ ఎదురుగా, నెల్లూరు. సెల్: 97019 17672

బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్
మల్టీబ్రాండ్ మొబైల్ షోరూం
ట్రంకురోడ్, నెల్లూరు. 99496 66116.

బాలాజి మొబైల్స్
మల్టీ బ్రాండ్ మొబైల్ షోరూం
98666 33228
98663 35355

నాణ్యత ప్రమాణాలకు అంతర్జాతీయ అవార్డు పొందిన న్యూఆంధ్రా జ్యూయలరి అందిస్తున్న దీపావళి ఆఫర్

ధన వృక్షం

బంగారు సేవింగ్స్ స్కీమ్

ఈ దీపావళి సభ్యులుగా చేరండి....
రాబోవు దీపావళినాడు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో
అపరిమిత బంగారాన్ని పొంది మీ ఇంట స్వర్ణలక్ష్మికి ఆహ్వానం పలకండి

స్కీమ్ వివరాలు

రూ॥ 500/-, 1,000/-, 2,000/-, 3,000/-, 5,000/-, 10,000/-లు గ్రూపులు వారీగా ఉండును. ఈ దీపావళి ధన వృక్షం స్కీమ్‌లో ప్రతి నెల మీరు కట్టే నగదును అదే రోజు ఉన్న బంగారం ధరతో లెక్కగట్టి మీ ఖాతాలో బంగారు రూపేణా ఎప్పటికప్పుడు ప్రతినెల జమ చేయబడుతుంది12 నెలల కాలపరిమితి ముగిసిన పిదప మీఖాతాలో ఉన్న బంగారాన్ని బంగారు ఆభరణములుగా రాబోవు దీపావళి నాడు పొందండి.

వారి గ్రూపులవారీగా బంగారు కాయిన్ కానుక గా ఇవ్వబడును
అంటే ఈ దీపావళికు నాజ్ వారు ఇచ్చే బంగారు కానుకతో
మీ ఇంటి శ్రీ మహాలక్ష్మిని ఆహ్వానించండి. రాబోవు దీపావళికి
అపరిమిత నాజ్ ఆభరణాలతో మీఇంటి మహాలక్ష్మిని అలంకరించండి.

ఈ స్కీమ్‌లోచేరుటకు ఆఖరి తేది 18-10-2009 దీపావళి వరకు మాత్రమే

ఈ రోజే మెంబర్‌గా చేరి మీ పేరును నమోదు చేసుకొని లక్కీ. కాయిన్ పొందండి.

మీ న్యూ ఆంధ్రా జ్యూయలరి వారు అందిస్తున్న
దీపావళికానుక

గ్రా॥ బంగారం ధర 1441/- మాత్రమే

ఈ అవకాశం 15,16,17, &18 వరకు మాత్రమే

naj DIAMONDS
100% దోషము లేని బెల్జియం డైమండ్స్

ఆదివారం షోరూమ్ తెరచి ఉంచబడును

న్యూ ఆంధ్రా జ్యూయలరి
నెల్లూరు
100% సర్టిఫైడ్ హాల్‌మార్క్ ఆభరణములు

www.najindia.com, e-mail myshop@najindia.com.
మండపాల వీధి , మండపం ఎదురుగా, నెల్లూరు . ఫోన్స్ : 2331123, 2331323, 2302073.

FOUR
TASTY
YEARS

Wang's KITCHEN
Delightfully Chinese

Arguably the finest
Chinese Restaurant
in Nellore

HAPPY BIRTHDAY!

23/1462, Aditi Crystal, Dandayuvha Puram,
Nellore - 524003. Phone: 0861 - 2316622

# [ చైనా కీచులాట ]

భారత్, చైనా దేశాలకు వేల కిలోమీటర్ల సరిహద్దు వుంది. పశ్చిమాన అక్సాయ్ చిన్ నుంచి తూర్పున అరుణాచల్‌ప్రదేశ్ వరకు విస్తరించిన ఈ సుదీర్ఘ సరిహద్దు మధ్య మధ్యలో భూటాన్, బర్మా, టిబెట్, నేపాల్ దేశాల సరిహద్దులు కలుస్తాయి. అక్సాయ్ చిన్ పూర్తిగా మంచు ఎడారి. మానవ సంచారం అతి తక్కువ. ఇది కాశ్మీర్ రాజ్యంలో ఒక భాగం. అరుణాచల్‌ప్రదేశ్ పూర్తిగా కొండల మయం. సముద్ర మట్టానికి 14వేల అడుగుల నుంచి 22వేల అడుగుల ఎత్తు వరకు పర్వతాలున్నాయి ఇక్కడ. అరుణాచల్‌ప్రదేశ్ మొత్తం జనాభ కేవలం 10లక్షలు. అందులో దాదాపు 500 కొండ జాతులున్నాయి.

1959లో టిబెట్ చైనా దురాక్రమణకు గురైనప్పుడు, బౌద్ధుల మత గురువు దలైలామా మంచు కొండలలో నడిచి వచ్చి, భారతదేశంలో తల దాచుకొన్నాడు. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆయనకు ఆశ్రయం కల్పించారు. అది నచ్చని మావో సెటూంగ్ భారతదేశం పైకి యుద్ధానికి వచ్చాడు. మంచు ఎడారులు, హిమ పర్వతాలలో మనిషి జీవించడమే కష్టం. అటువంటి చోట యద్ధమంటే, ఆనాటికి వున్న వసతుల దృష్ట్యా ఎంత కఠినమైన శిక్షో అర్థం చేసుకోవచ్చు. ఆ యుద్ధంలో చైనాదే పై చేయి అయ్యింది. అక్సాయ్ చిన్, అరుణాచల్‌ప్రదేశ్‌లు రెండూ చైనా వశమయ్యాయి. భారత సైన్యం నిస్సహాయంగా నిలిచిపోయింది. ఎత్తైన మంచు పర్వతాలలో పోరాడడానికి అనాటికి మన వద్ద సరైన యుద్ధ విమానాలు కూడా లేవు. కాలినడకన మాత్రమే, అదీ అతి కష్టంగా సైనికులు పోరాటం చేశారు. వేలాది మంది ప్రాణాలు అర్పించారు. ఈ యుద్ధంలో ఓటమి వల్లనే జవహర్‌లాల్ నెహ్రూ మానసికంగా కృంగి, మనోవేదనతో మరణించారు. అలీన విదేశాంగ విధానాన్ని ప్రపంచానికి అందించి; అమెరికా, రష్యాల ఆధిపత్య పోరులో మూడవ ప్రపంచ దేశాలు తలెత్తుకొని బ్రతికే అతి గొప్ప అవకాశం కల్పించిన ఆయన, చైనా పాలకుల విషయంలో మాత్రం పొరపాటు పడ్డారు. హిందీ, చీనీ భాయి భాయి నినాదంతో చైనాతో స్నేహం కలుపుకోవాలని ప్రయత్నించిన నెహ్రూ దారుణంగా మోసపోయారు. అయితే యుద్ధంలో గెలిచినప్పటికీ, చైనా పాలకులు, తాము భారతదేశం నుంచి స్వాధీనం చేసుకొన్న ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా వెనక్కు వెళ్లిపోయారు. భారత దేశానికి ఒక హెచ్చరిక చేయడానికి, తమ సైనిక ఆధిపత్యం నిరూపించుకోవడానికి మాత్రమే మావో సెటూంగ్ ఆ యుద్ధం నడిపాడు.

**జమీన్‌రైతు**

అప్పటి నుంచి భారతదేశం మీద కోపం వచ్చినప్పుడల్లా అరుణాచల్ ప్రదేశ్ మాది అని దబాయించడం చైనా పాలకులకు అలవాటై పోయింది. సరిహద్దు పొడవునా వారు సైన్యం కదలికల కోసం పటిష్టమైన రోడ్లు నిర్మాణం చేసుకొన్నారు. భారతదేశం మాత్రం ఆ పని చేయలేకపోయింది. అయితే చైనా ఎంత బలవత్తర దేశమైనా, ఈనాటి పరిస్థితులలో మన సైనిక బలం తీసివేయదగింది కాదు. ముఖాముఖి పోరు వస్తే గతంలో వలె నిస్సహాయంగా ఓటమికి తలదించుకోవల్సిన దుర్గతి పట్టదు. ఆ సంగతి చైనాకు కూడా తెలుసు. అందువల్లనే వారు గిల్లికజ్జాలు పెట్టుకొని, వెనక్కు వెళ్లి పోతుంటారు. సరిహద్దుల కోసం యుద్ధం చేసే స్థితిలో రెండు దేశాలు లేవన్నది నిజం.

చైనా తొందర పడిందని మనమూ కయ్యానికి కాలు దువ్వకుండా దౌత్య మార్గాలలో నయానా భయానా సమస్యను పరిష్కరించుకోవడమే సరైన మార్గం. ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆ పనే చేస్తున్నాడిప్పుడు. ఈ క్రమంలో మన ఆత్మగౌరవం దెబ్బతినకుండా కాపాడుకోవడం మాత్రమే మనం జాగ్రత్తగా చేయవలసిన పని. ప్రణబ్ ముఖర్జీ వంటి విశేష అనుభవం కల్గిన నేతలు కాంగ్రెస్ సర్కారులో వున్నారు కాబట్టి, అరుణాచల్ ప్రదేశ్ సమస్య సామరస్యంగా పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.

## జనవాణి

### నెల్లూరుకూ వరద కష్టాలు!

కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చడంతో కర్నూలు, మహబూబ్‌నగర్, కృష్ణ, గుంటూరు జిల్లాలు గజగజ వణికిపోయాయి. వేలకోట్లలో ఆస్తినష్టం, వందలమంది అభాగ్యులు ప్రాణాలు కోల్పోయారు. కృష్ణానది నీళ్ళ వెనక్కు మళ్లడంతో సోమశిల ప్రాజెక్టుకు జలకళ వచ్చింది. నవంబరు, డిసెంబరు నెలలో మన జిల్లాకు వాయిగుండాల మూలంగా భారీవర్షాలు కురిసే అవకాశముంది. ఆ సమయంలో పెన్నమ్మ ఉగ్రరూపం దాలుస్తుంది. జిల్లానేతలు చేసిన, చేస్తున్న ఇసుక వ్యాపారం వల్ల పెన్నానది కరకట్టలు సంగం, పొట్టేపాళెం, నెల్లూరు ముదివర్తి, ఈటూకూరు ప్రాంతాల్లో దెబ్బతినివున్నాయి. వీటి మరమ్మత్తులకు తక్షణచర్యలు తీసుకోవడంతోపాటు పెన్నా పరీవాహక ప్రాంతాన్నిపూర్తిగా ఒకసారి కలెక్టరుగారు పరిశీలించి వస్తే నెల్లూరుకు వరద కష్టాలు తప్పుతాయి.

*బి.శివరాంసింగ్, నెల్లూరు*

### సర్వేపల్లి కాలువపై వంతెనలు కట్టండి!

నెల్లూరు నగరంలోని తూర్పువైపు ప్రాంతాలైన బాలాజీనగర్, ఎన్టీఆర్ నగర్‌లలో జనాభా విపరీతంగా పెరిగింది. కాని వీరు నగరంలోనికి రావాలంటే కేవలం రెండు మార్గాలే వున్నాయి. దీనివల్ల ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ స్తంభించి పోతూంది. నగరాభివృద్ధికి ఎంతో చేస్తున్నామని చెబుతున్న నాయకులు జనం కష్టం గమనించి సర్వేపల్లి కాలువపై మరో రెండు వంతెనలు నిర్మిస్తే బాగుంటుంది. ఈ ప్రాంతంలో ప్రస్తుతం వన్‌వే ట్రాఫిక్ నడిచేలా చేస్తే ఫలితముంటుంది. బాలాజీనగర్‌లో దెబ్బతినిపోయిన రోడ్లకు తక్షణ మరమ్మత్తులు చేయమనవి.

*చక్కిరాల శ్రీనివాసులు, నెల్లూరు*

### తప్పు చేశారు!

డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మరణవార్త తెలిసిన కొద్ది గంటలకే ఆయన కుమారుడు జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రకటనలు, సంతకాల సేకరణను ఎవరూ హర్షించలేదు. గాంధీభవన్‌లో వైఎస్ సంతాప సభ జరగకుండా అడ్డుకొన్న తీరు సరిలేదు. ఆ తర్వాత కొన్నిచోట్ల వైఎస్ అభిమానుల పేరుతో చేసిన

కొరవ 14వ పేజీలో

## 70 ఏళ్ల క్రితం ఈవారం

20-10-1939
పేజీలు : 16 వెల: అణా

### జమీందారీ బిల్లు

అసెంబ్లీ నవంబరు సమావేశంలో ప్రవేశపెట్టబడును. మద్రాసు అసెంబ్లీ సమావేశం నవంబరు 15వ తేదిన జరుగును. ఆ సభలో జమీందారీ బిల్లు తప్పక ప్రవేశపెట్టబడునని తెలియుచున్నది.

### కొరడా దెబ్బలు - చిత్రగుప్తుడు

దర్శి డిప్టీ తహశీల్‌దారు గారు కాంగ్రెస్ వ్యతిరేక అభ్యర్థి కారులో గోపాలుని త్రిపురయ్యతో గూడా అన్ని పోలింగులకు వెళ్లి వచ్చాడనీ, ఇంకా ఏమో చేశాడనీ, అది తానొక పక్షం వహించినట్లు అపార్థమౌతున్నదనీ, కాంగ్రెసు పక్షీయులు అంటున్నారే దీనికేమి సమాధానం?

నెల్లూరు న్యాయవాది, కాంగ్రెస్ అభిమాని మొగళ్లూరు వాసి శివరామయ్య గారు ఏం మంత్రం ఊదాడోగానీ తన గ్రామంలో ఒక్క ఓటు గూడా పొదలకూరు సర్కిలులో కాంగ్రెస్ పెట్టెలో పడలేదు. వారు వెళ్లి పనిజేసి వుంటే ఒక్క ఓటు కూడా యితర అభ్యర్థికి పోదు. అన్నీ కాంగ్రెసువే! ఏం రాఘవయ్య గారు! ఎందుకు మన శివయ్య పనిచేయలేదు.

### మనలో మాటలు - చిత్రగుప్తుడు

నా కలం ఎవరికీ కుదవ బెట్టలేదు. కాబట్టి స్వేచ్ఛగా, నిర్భయంగా, నిర్మొగమాటంగా విమర్శించే అధికారం కుంటుబడలేదు; కుంటుబడదు. వ్యక్తుల మొగమాటాల కోసరం నంగిగా, తగిలీ తగలనట్లు మాట్లాడి తప్పుకోవడం సమాజం పట్ల వంచనే యగును. నేను చేసిన తప్పయితే లెంపలు వేసుకోవడానికి గూడా సిద్ధం. తప్పు కానప్పుడు నేనెందుకు లొంగాలి?

### నెల్లూరు జిల్లా బోర్డు ప్రెసిడెంట్ ఎలక్షన్

నవంబర్ 1తేదిన కలెక్టర్ ఛార్జి తీసుకొంటారు. ప్రెసిడెంట్ ఎలక్షన్ బహుశ నవంబరు 8తేది జరగవచ్చు.

## 50 ఏళ్ల క్రితం ఈవారం

16-10-1959
పేజీలు: 12 వెల: 0-3-0

### నెల్లూరులో నెహ్రూ

ప్రధాని నెల్లూరు వస్తున్నారనే వార్త మారుమూల గ్రామాలకు గూడా ప్రాకిపోయి, 13వ తేది తెల్లవారేసరికి నెల్లూరుకు జనప్రవాహం ప్రారంభమైంది. సభాప్రదేశమైన దర్గామిట్టకు ఎన్ని మార్గాలున్నవో అన్నీ ఉదయం నుండి ప్రజలతో సందులేకుండా పోయినవి. ప్రధాని ప్రత్యేక రైలులో సభాస్థలం చేరునప్పటికి గూడా వారి దర్శనార్థం వస్తున్న ప్రజల బారులకు అంతం కనుపించ లేదు.

దర్గామిట్టలో 1946లో మహాత్మా గాంధీ దిగిన చోటనే, ఈ సభ గూడా ఏర్పాటుజేయబడింది. కొండాయపాళెం లెవల్ క్రాసింగ్ నుండి సభావేదిక వరకు రోడ్డుకిరువైపులా త్రివర్ణ పతాక తోరణాలు, వివిధ పుష్ప తరులతో మనోజ్ఞంగా అలకరించబడింది. ప్రధాని కాలు నేల పెట్టకుండా ఎర్రని కార్పెట్ పరుచబడింది. విజయ కళాకారులచే చిత్రించబడిన స్వాగతఫలకం లెవల్ క్రాసింగ్ వద్ద ఎంతో గంభీరంగా నిలిచి, స్వాగతమిచ్చి, తిరుగు ముఖంలో "దీర్ఘాయుష్మాన్ భవ" అని ఆశీర్వదించింది. వేదిక 25 అడుగుల ఎత్తున, సభాస్థలిలో చివరి మనిషికి గూడా కనిపించులాగున ఏర్పాటు జేయబడింది. సహజ కంఠస్వరం సుస్పష్టంగా వినిపించునట్లు 36 స్పీకర్లు అమర్చబడినవి.

వేదిక చుట్టూ "సెక్యూరిటీరింగు" దానిచుట్టూ జనాభిముఖులై ఖద్దరు దుస్తులతో గాంధీ టోపీలతో పోలీస్ సిబ్బంది తోరణంగా నిలచి కావలా కాచింది. ప్రజలు కూర్చొనుటకు గూడా చక్కని ఏర్పాట్లు గావించబడినవి. లక్ష మంది వచ్చినా త్రొక్కిడి లేకుండా, హాయిగా అందరూ ప్రధాని దర్శనం చేసుకోగలిగారు. ఏమైనా కలెక్టర్ బేగ్, పోలీసు సూపరింటెండెంటు మునుస్వామి గారలు సమర్థవంతమైన ఏర్పాటుజేసి, కార్యక్రమం చిన్న సంఘటన గూడా లేకుండా ప్రశాంతంగా జరిగిపోవుటకు దోహదమిచ్చారు.

### మదమనూరు రైటింగు : ఒకరి మరణం

నెల్లూరు తాలూకా మదమనూరులో అనాదిగా వున్న గ్రామ పార్టీల మధ్య 15తేది రైటింగు జరిగి, ధనరాశి ఎర్రయ్య అనునతడు మరణించాడు.

# సమస్యలతో నెల్లూరీయుల సహజీవనం


నగరంలోని దుస్థితికి దర్పణం ఈ చిత్రాలు.

**నెల్లూరు కార్పొరేషన్ అయ్యి నాలుగేళ్లయ్యింది. కాని నగరపరిధిలోని 50 డివిజన్లలోనూ పారిశుధ్యం, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలతోపాటు వీధిలైట్లు వెలగక జనం ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనే ప్రజాప్రతినిధులు, అధికారులు లేకుండాపోయారు.**

మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో ఒకటి, రెండు డివిజన్లు తప్ప మిగిలిన అన్ని డివిజన్లలో పారిశుధ్యం, డ్రైనేజి కాల్వలు, త్రాగునీటి సమస్య, వీధి దీపాల సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేషన్ పాలకవర్గం గాని, అధికారులు గాని డివిజన్లలోని సమస్యలపై దృష్టి సారించడం లేదు. నగర ప్రజల నుంచి కోట్ల రూపాయలు పన్నుల రూపంలో వసూలుచేస్తున్నా, ప్రజల కనీస అవసరాల గురించి ఎంత మాత్రం పట్టించుకోవడం లేదు. కార్పొరేషన్ పాలక వర్గంలో తలెత్తిన విభేదాలను అధికారులు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు.

నగరంలో 50 మునిసిపల్ కార్పొరేషన్ డివిజన్లలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్పొరేటర్ల స్థానిక సమస్యలపై ఎంతవరకు దృష్టి సారించారన్న విషయాలపై పూర్తిగా విశ్లేషించడం జరిగింది. కొన్ని డివిజన్ల కార్పొరేటర్లు తప్ప మిగిలినవారు స్వంత వ్యాపారాలు, రాజకీయాలకే అధిక సమయం కేటాయిస్తూ తమను గెలిపించిన ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్న విషయం వెల్లడయ్యింది. కార్పొరేటర్లుగా ఎన్నికై దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తయినా డివిజన్‌లో చిన్నపాటి అభివృద్ధి పనులు చేయలేనివారు అనేకమంది వున్నారు.

అధికారపక్షం, ప్రతిపక్షాలకు చెందిన కార్పొరేటర్లతో పాటు స్వతంత్రులు సైతం ప్రజలకు చేరువకాలేకపోయారు. కొంతమంది కార్పొరేటర్లయితే ఏకంగా కాంట్రాక్టర్ల అవతారమెత్తి లాభాపేక్షే ధ్యేయంగా పని చేస్తున్నారు. నగరంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేసేందుకు నిర్వహించే కౌన్సిల్ సమావేశం ప్రతిసారి గందరగోళంగా తయారవుతుంది. కార్పొరేటర్లు ఒకరిపై మరొకరు పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడానికే పూర్తి సమయం కేటాయించబడుతుంది.

నగర ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదింపచేయడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. కౌన్సిల్ సమావేశంలో సభ్యులు వ్యవహరిస్తున్న తీరు, ఒకరిపై మరొకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న వైనంపై నగర ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశం ఇంత రోతగా వుంటుందా అంటూ చర్చించుకొంటున్నారు. మరో ఏడాదిలో కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలను దృష్టిలో వుంచుకొనైనా కార్పొరేటర్లు అభివృద్ధి పనులు చేపట్టే విషయం గురించి ఆలోచన చేయడం లేదు.

## తెలుగుదేశం తీన్మారు

తెలుగుదేశం పార్టీ తరపున కార్పొరేటర్లుగా ఎన్నికైనవారు రాజకీయ పరిణామాల నేపథ్యంలో వివిధ ప్రలోభాలకు గురై అధికార పార్టీలో చేరిపోయినవారు అనేక మంది వున్నారు. 3వ డివిజన్ కార్పొరేటర్ బద్రిమంజుల, 6వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర ప్రసాద్, 21వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుల రజని, 37వ డివిజన్ కార్పొరేటర్ పోలుబోయిన రూప్‌కుమార్, 45వ డివిజన్ కార్పొరేటర్ దువ్వూరు శరచ్చంద్ర తదితరులు కాంగ్రెస్ పార్టీతో చెలిమికట్టారు. తెలుగుదేశం కార్పొరేటర్లు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నా ఆ పార్టీ నేతలు ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎక్కడ అవకాశం, అవసరం ఏర్పడితే ఆ సమయానికి అనుకూలంగా ఎవరితోనైనా జత కట్టేస్తున్నారు.

## స్వతంత్రుల రూటేవేరు

స్వతంత్ర కార్పొరేటర్లుగా ఎన్నికైనవారు సైతం కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతునిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున కార్పొరేటర్‌గా ఎన్నికైన సయ్యద్ సందానిబాషా 2005వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆనం వర్గంతో ఏర్పడిన విభేదాలే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ఎన్నికల అనంతరం ఆనం వర్గంతో సన్నిహితంగా మెలుగుతున్నారు. ఈయన డివిజన్‌లో దాదాపు కోటి రూపాయల పనులు మంజూరు చేయించుకోవడంలో సఫలీకృతుడయ్యాడు. మిగిలిన డివిజన్లలో గడిచిన నాలుగు సంవత్సరాలకు కలిపి 50 లక్షల రూపాయల పనులు కూడా మంజూరు కాలేదు.

సందానిబాషా డివిజన్‌కు కోటిరూపాయల పనులు మంజూరు చేయడం వెనుక నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ప్రమేయం వుంది. ఏకపక్షంగా కోటిరూపాయల పనులు కేటాయించడంపై అధికారపక్ష కార్పొరేటర్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి. సందాని డివిజన్ ప్రక్కనే 39వ డివిజన్ కూడా వుంది. ఈ డివిజన్‌కు ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన జరీనాసుల్తానా కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈమె కూడా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికలలో గెలుపొందడం జరిగింది. అయితే ఈమె డివిజన్‌కు ఈ నాలుగు సంత్సరాలలో కేవలం 30 లక్షల రూపాయల విలువచేసే పనులు మాత్రమే కేటాయించారు.

## పట్టుకోల్పోయిన కార్పొరేటర్లు

కాంగ్రెస్‌పార్టీ కార్పొరేటర్లు సిరిగిరి చక్రవర్తి, పోలుబోయిన అనిల్‌కుమార్, బిజెపి కార్పొరేటర్లు మండ్ల కామాక్షి, కప్పిర శ్రీనివాసులు టిడిపికి చెందిన కార్పొరేటర్ వేల్పుల రజనీలు డివిజన్‌లపై పూర్తిగా పట్టు కోల్పోయారు. వీరి డివిజన్లలో త్రాగునీటి సమస్య, డ్రైనేజి కాల్వల నిర్మాణం, సిమెంటు రోడ్ల సమస్యలు అధికంగా వున్నాయి. స్థానిక ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా తమకెటువంటి సంబంధం లేదన్న విధంగా వ్యవహరిస్తున్నారు. 12వ డివిజన్ కార్పొరేటర్ కోటంరెడ్డి సంధ్య, 15వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపాక అనురాధ, 9వడివిజన్ కార్పొరేటర్ యాలమూరి ఉషారాణిలు వంటింటికే పరిమితమై పోయారు.

గత మునిసిపల్ పాలకవర్గానికి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించిన తాళ్లపాక అనురాధ ఈ దఫా ప్రజల సమస్యలపై స్పందించడం మానుకు

కొరవ 14వ పేజీలో



### అభివృద్ధి జరిగింది

ప్రస్తుతం నగరంలో అభివృద్ధి పనులు బాగానే జరుగుతున్నాయి. నాలుగు సంవత్సరాల వరకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. ఆరునెలల నుంచే నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయి. మా డివిజన్‌లో డ్రైనేజి, సిమెంటురోడ్ల నిర్మాణాలతోపాటు వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. భూగర్భ డ్రైనేజి ఏర్పాటుకు నిధులు మంజూరైతే నగరం మరింత అభివృద్ధి చెందుతుంది.

*కప్పిర శ్రీనివాసులు, (బిజెపి)*
*47వ డివిజన్ కార్పొరేటర్*



### పాలక వర్గం పనిచేస్తూంది!

కార్పొరేషన్ పాలకవర్గం బాగానే పని చేస్తూంది. అన్ని డివిజన్‌లకు నిధుల కేటాయింపులో ఎటువంటి వివక్షత చూపడం లేదు. సిబ్బందికి జీతాల సమస్య కూడా లేదు. ఇటీవల ఆస్తిపన్ను కూడా బాగా పెరిగింది. ప్రభుత్వం వైపు నుంచి పాలకవర్గానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందుతున్నాయి. కౌన్సిల్ సమావేశాలు మాత్రం సక్రమంగా జరగకపోవడం బాధాకరం.

*చాట్ల నరసింహారావు, (కాంగ్రెస్)*
*36వ డివిజన్ కార్పొరేటర్.*



### ఆశించిన మేర అభివృద్ధి లేదు

కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన తర్వాత ప్రజలు ఆశించిన మేర నగరాభివృద్ధి జరగలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మేయర్లు బాధ్యతలు చేపట్టినా కూడా కేవలం ఆస్తులు ధారాదత్తం చేయడం వరకే పరిమితమయ్యారు. పరిపాలనపై పూర్తిస్థాయి దృష్టి సారించడంలో విఫలం చెందుతున్నారు. త్రాగునీరు, డ్రైనేజి సమస్య, దోమల బెడద ప్రజల్ని పట్టి పీడిస్తున్నాయి.

*ధర్మవరపు సుబ్బారావు, (తెలుగుదేశం)*
*42వ డివిజన్ కార్పొరేటర్.*



### సక్రమంగా విధులు నిర్వహించడం లేదు!

కార్పొరేషన్ పరిపాలన పూర్తిగా గాడి తప్పింది. అధికారులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదు. పాలకవర్గం సమావేశం నిర్వహించి నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి. అలా కాకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం వుంటుంది.

*మాదాల వెంకటేశ్వర్లు,*
*డిప్యూటీ మేయర్*

# ఘాట్‌రోడ్డు గోడల్లో అవినీతి!

**రాపూరు - చిట్వేలి ఘాట్‌రోడ్డుకు బీటలు**

కాంట్రాక్టర్ల అవినీతికి అధికారులు అండదండలు అందిస్తుండడంతో ప్రతి పనిలోనూ అక్రమాలు చోటుచేసుకొంటున్నాయి. దీనికి ఉదాహరణగా రాపూరు - చిట్వేలి ఘాట్‌లో లక్షలాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న రక్షణ గోడల్లో అడుగడుగునా అవినీతి చోటుచేసుకొంటున్నది. ముప్పై ఏళ్ల క్రిందట ఘాట్ రోడ్డు నిర్మాణ సమయంలో నిర్మించిన రక్షణ గోడలు ధ్వంసమైపోయాయి. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే ప్రమాదభరితంగా మారింది. దీనిని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం మూడు చోట్ల దెబ్బ తిన్న రక్షణ గోడలను తిరిగి నిర్మించేందుకు 50 లక్షల రూపాయలను విడుదల చేసింది. ఈ నిధులతో రాపూరు నుంచి చిట్వేల్ వెళ్లే మార్గంలో 12, 13, 15వ కిలోమీటర్ వద్ద రక్షణ గోడల నిర్మాణం మూడు నెలల క్రిందట చేపట్టారు. పనిలో పనిగా కొన్ని ప్రాంతాల్లో రోడ్డును వెడల్పు చేస్తున్నారు. లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న రక్షణ గోడల్లో భారీఎత్తున అవినీతి చోటు చేసుకొంది. ఈ పని కాంట్రాక్టు పొందినవారు అధికారపార్టీకి చెందినవారు కావడంతో అధికారులు వారి అవినీతికి అడ్డుచెప్పలేక పోతున్నారు. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడంతో నిర్మాణదశలోనే రక్షణ గోడలు బీటలు వారి కూలిపోయాయి. ఘాట్ రోడ్డులో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వాహనాలు లోయల్లో పడిపోకుండా వుండేందుకు రక్షణ గోడలు ఎంతో ఉపకరిస్తాయి. అలాంటి నిర్మాణాల్లోనే అవినీతి తలెత్తడంతో లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కావడం తప్ప ప్రయోజనం లేకపోవడం బాధాకరం.

# ముత్తుకూరులో విషజ్వరాలు

ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాల్లో విషజ్వరాలు ప్రజలను వణికిస్తున్నాయి. వైరల్ జ్వరాల బారినపడిన రోగులతో ప్రభుత్వ వైద్యశాలలు కిటకిటలాడుతున్నాయి. ఏ పంచాయితీలో చూసినా పారిశుధ్యం అధ్వాన్నంగా తయారై వుంటున్నది. మురికినీరు, చెత్తకుప్పలతో దుర్గంధం వెదజల్లుతుండడంతో ఆయా గ్రామాల ప్రజలు రోగాల పాలవుతున్నారు. పందుల స్వైరవిహారం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నది. ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికిస్తున్న స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ జ్వరాలు సోకే ప్రమాదం వుందని ఆందోళన చెందుతున్నారు మండల ప్రజలు. నేలటూరు, ఈపూరు తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎదురౌతున్నది. ఇంతగా పారిశుధ్యం క్షీణించినా పంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహిస్తున్నారు. వీటికి తోడు దోమల బెడద ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. విషజ్వరాలు, అంటు వ్యాధులను దృష్టిలో వుంచుకొనైనా పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుకొంటున్నారు.



కర్నూల్‌లో వరద బాధితులకు సాయం అందజేస్తున్న నెల్లూరు జూనియర్ ఎన్టీఆర్ సేవాసమితి అధ్యక్షుడు శింగంశెట్టి రవిచంద్ర.



రేపల్లెలో వరద బాధితులకు నెల్లూరు రాజీవ్‌భవన్ తరపున సాయం అందిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మోపిదేవి వెంకటరమణ, కార్పొరేటర్ తాటి వెంకటేశ్వర్లు.

# పొదలకూరు మార్కెట్ యార్డుకు మహర్దశ!

**కోటి రూపాయలతో అభివృద్ధి పనులు**

పొదలకూరు మార్కెట్ యార్డుకు మహర్దశ పట్టనుంది. కోటి రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. మొదటి విడతగా ఏఎంసి నిధులు 58 లక్షల రూపాయలు విడుదలయ్యాయని రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెన్ను బాలకృష్ణారెడ్డి తెలిపారు. డ్రైనేజి, ఎలక్ట్రిసిటీ, యార్డు సెక్యూరిటీ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. రెండవ విడతగా వచ్చే కోటి రూపాయలలో 25 లక్షలు వెచ్చించి కార్యాలయ భవనాన్ని నిర్మిస్తామన్నారు. 30 లక్షలతో పది షెడ్లను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. పది లక్షల రూపాయలతో ప్రహరీ నిర్మాణం, తొమ్మిది లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణం, మరో తొమ్మిది లక్షలతో మెటల్ రోడ్లు, 11 లక్షలతో సిమెంటు రోడ్లు, మూడు లక్షల రూపాయలతో డ్రైన్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు యార్డులో కనీస వసతులు లేక రైతులు, వ్యాపారులు ఇబ్బందులు పడ్డారని భవిష్యత్తులో అలాంటి అసౌకర్యాలు లేకుండా సర్వాంగ సుందరంగా మార్కెట్ యార్డును తీర్చిదిద్దుతామన్నారు.

# బుచ్చిలో అక్రమ లేఔట్లు

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో అక్రమ లే అవుట్లు ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుండడంతో పలు ప్రాంతాలకు చెందిన రియల్టర్లు ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. నియమనిబంధనలు గాలికి వదిలి వ్యవసాయ భూముల్లో అక్రమంగా లే అవుట్లు వేసి లక్షలు గడిస్తున్నారు. రేబాల, ఇస్కపాళెం పంచాయితీ పరిధిలో అక్రమ లే అవుట్లు అధికంగా వున్నాయి. అక్రమ లే అవుట్లకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయకూడదని నిబంధన వున్నా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై కనెక్షన్లు మంజూరు చేస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. పల్లిగ్గా అక్రమ లే అవుట్లు వేసి అమ్మకాలు సాగిస్తున్నా వాటిని అరికట్టాల్సిన అధికారులు అవి తమకు తెలియనట్లు నటిస్తుండడంతో వ్యాపారులకు అక్రమ లే అవుట్లు ఆదాయ వనరులుగా మారాయి.

# ఆత్మకూరులో అధ్వాన్న పరిస్థితులు

ఆత్మకూరు గ్రామ పంచాయితీ పరిస్థితి అధ్వాన్నంగా వుంది. జిల్లాలో అన్ని పంచాయితీలు అభివృద్ధి పథంలో నడుస్తుంటే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహించే ఆత్మకూరు పంచాయితీ పరిస్థితి మాత్రం నానాటికీ దిగజారిపోతుంది. కనీస సౌకర్యాలకు నోచుకోక ప్రజలు అవస్థలు పడుతున్నారు. అటు పాలకులు, ఇటు అధికారులు ఎవరూ దీని అభివృద్ధికి చర్యలు చేపట్టక పోవడంతో అనాధలా మారిందీ గ్రామం. కాలువలు పూడిక తీయక మురికినీరు పొంగి రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఎక్కడ చూసినా అస్తవ్యస్తమైన పారిశుధ్యం, చెత్తాచెదారాలు దర్శనమిస్తుంటాయి. వీధి దీపాలు కాలిపోయి చాన్నాళ్లవుతున్నా వాటిని మార్చి కొత్తవి కూడా వేయలేని స్థితిలో పంచాయితీ వుంది. దీంతో అంధకారం అలుముకొని వుంది. బ్లీచింగ్, ఫినాయిల్ సరఫరా చేసేవారికి పలు ప్రాంతాల్లో బిల్లులు చెల్లించకపోవడంతో అవి ఆగిపోయాయి. దోమల నివారణకు వినియోగించాల్సిన ఫాగింగ్ మిషన్ గదిలో బందీ అయి వుంది. ఇన్ని సమస్యల నడుమ గ్రామ ప్రజలు జీవనం సాగించాల్సి రావడంతో వారు ఆవేదన చెందుతున్నారు. ఎప్పటికి గ్రామం బాగుపడుతుందోనని ఎదురుచూస్తున్నారు.

## పరిష్కారమెప్పుడు?

# పైపు నిర్మాణ పనుల్లో అవకతవకలు

కండలేరు నుంచి గూడూరు పట్టణానికి త్రాగునీటిని అందించేందుకు జరుగుతున్న పైపులైను నిర్మాణ పనుల్లో అవకతవకలు చోటుచేసుకొంటున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పనులు చేజిక్కించుకొన్న కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపడుతున్నాడు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ స్కీం క్రింద 64.15 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఈ పనుల్లో 50 కిలోమీటర్ల మేర కండలేరు నుంచి గూడూరుకు త్రాగునీటిని సరఫరా చేయాల్సి వుంది. పైపుల చుట్టూ అడుగు మందంతో ఇసుకవేసి పూడ్చాలని వున్నా ఆ నిబంధనలు పాటించలేదు. ఇసుక లేకుండానే పనులు పూర్తి చేస్తున్నారు. లెవలింగ్ కూడా చేయకుండా గుంటలు మిట్టలుగా పైపులైన్లు వేయడం వల్ల ఇవి త్వరగా దెబ్బతినే ప్రమాదం వుందని ప్రజలు ఆందోళన చెందుతున్నా కాంట్రాక్టర్ చేత సక్రమంగా పని చేయించేందుకు ఏ అధికారీ శ్రద్ధ చూపకపోవడంతో కోట్ల రూపాయలతో చేపట్టిన పైపులైను పనులు నాసిరకంగా జరుగుతున్నాయి.

## ముఖ్యమైన పనికూడా శ్రద్ధగా చేయడం లేదు

చదువెట్లా సాగేను?

## ఇంకా పుస్తకాలందని పాఠశాలలు

ఎవరు అధికారంలో వున్నా, ఏ అధికారి బాధ్యతలు చేపట్టినా జిల్లా విద్యాశాఖను గాడిలో పెట్టేవారే లేకుండా పోయారు. ఒకవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు పోటీలు పడి విద్యార్థులకు విద్యాబోధనలో సరికొత్త మార్గాలు అన్వేషిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. పాఠశాలలు తెరచి నాలుగు నెలలు కావస్తున్నా ఇంత వరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందలేదు. ఇంకా అధిక సంఖ్యలో పుస్తకాలు అందాల్సి వుంది. మరోవైపు మూడునెలల పరీక్షలు ప్రారంభమైనా విద్యార్థులకు సిలబస్‌కాక ఏం వ్రాయాలో తెలియని అయోమయ స్థితి ఎదురౌతున్నది. పుస్తకాల పంపిణీలో జాప్యం, ఉపాధ్యాయుల కొరత, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, పోస్టులు అనేకం భర్తీ కాకపోవడం తదితర సమస్యలు విద్యార్థుల పాలిట శాపంగా పరిణమించాయి. జిల్లాలో 17 మండల విద్యాధికారుల పోస్టులు, 36 ప్రధానోపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాల్సి వుంది. వున్న ఉపాధ్యాయులకు అదనపు పనులు చేయనే సరిపోతుండడంతో విద్యాబోధన కుంటుపడింది. ఈ పరిస్థితులలో త్రైమాసిక పరీక్షలకు అరకొర సిలబస్‌తోనే విద్యార్థులు హాజరుకావాల్సి వచ్చింది.



హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న నెల్లూరుజిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు బాలసుధాకర్. వేదికపై ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.కృష్ణ, ఉపాధ్యక్షుడు వై.కాశీనాథ్, అగమయ్య తదితరులు.



నెల్లూరు కార్పొరేషన్ భవన నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్ రాంగోపాల్‌ను కలసి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్లు మదన్‌మోహన్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్, రాటి వెంకటేశ్వర్లు.

● భక్తుల లబోదిబో

## చెంగాళమ్మ సన్నిధిలో దొంగతనాలు

సూళ్లూరుపేట కాళంగి నదీతీరాన వెలసిన చెంగాళమ్మ దేవస్థానం ప్రాంగణంలో దొంగతనాలు జోరందుకొన్నాయి. ఆంధ్రా, తమిళనాడుకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో చెంగాళమ్మను దర్శించుకొనేందుకు సూళ్లూరుపేటకు వస్తుంటారు. శుక్రవారం, ఆదివారాలతోపాటు పర్వదినాలు, అమావాస్య రోజున పెద్ద ఎత్తున భక్తులు ఈ ప్రాంతానికి తరలి వస్తుంటారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు రక్షణ కరువైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలకాలంలో ఆలయ ప్రాంగణంలోనే పలువురు భక్తుల నగలను దొంగలు దొంగిలించుక వెళ్లడం చర్చనీయాంశమైంది. రాత్రివేళల్లో భక్తులు నిద్రిస్తున్న సమయంలో నగలను, ఇతర వస్తుసామాగ్రిని అపహరిస్తున్నట్లు సమాచారం. తమిళనాడుకు చెందిన భక్తురాలిపై మత్తు మందు చల్లి నగలను దొంగిలించుక వెళ్లారట. ఆలయానికి సంబంధించి రక్షణ బాధ్యతలను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించారు. వీరు విధులు నిర్వహిస్తున్నా చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుండడంతో పర్యవేక్షణ నామమాత్రమనే చెప్పకతప్పదు.

## అభివృద్ధికి ఆమడదూరం

ఆత్మకూరు మండలం యర్రబల్లి గ్రామం అభివృద్ధికి ఆమడదూరంలో వుంది. కనీస సౌకర్యాలైన త్రాగునీరు, రోడ్డు వసతికి నోచుకోక ప్రజలు అవస్థలు పడుతున్నారు. 400 మంది జనాభా గల గ్రామంలో వున్న రోడ్డు గుంటలు మిట్టలతో అధ్వాన్నంగా వుంది. నీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా వుండడంతో పలువురు ప్రజలు ఎముకలు, కీళ్లకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు. మంచినీటి కోసం వాటర్ క్యాన్లపై ఆధారపడాల్సి వస్తోందని, వాటర్ క్యాన్‌ను 25 రూపాయలు పెట్టి కొనాలంటే శక్తి చాలడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనికితోడు రేషన్ సరుకులు తెచ్చుకోవాలంటే ఐదు కిలో మీటర్ల దూరంలో గల గండ్లవేడు గ్రామానికి పోవాల్సి రావడం కష్టంగా వుందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం కూడా లేకపోవడంతో తమ బాధలు వర్ణనాతీతం అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తమకు కనీస సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

## రాయపేటలో మంచి నీటికి కటకట

అల్లూరు శివారు ప్రాంతమైన రాయపేటలో త్రాగునీటి సమస్య తలెత్తడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. 250కి పైగా దళిత కుటుంబాలు నివాసం వుండే ఈ ప్రాంతంలో ఇటీవల కొంతకాలంగా మంచినీటి ఎద్దడి నెలకొనింది. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో గ్రామంలో మంచినీటి ట్యాంకు వున్నా నీటిని నిల్వ చేయకపోవడంతో ట్యాంకు అలంకారప్రాయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకొనే వారే లేకుండా పోయారని వాపోతున్నారు. త్రాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోందని, తాము ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను దృష్టిలో వుంచుకొని అల్లూరులో గల పైలట్ ప్రాజెక్టు ట్యాంకు ద్వారా తమ గ్రామానికి పైపులైన్లు ఏర్పాటుచేసి త్రాగునీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరుకొంటున్నారు.

## కూలీలుగా మారిన రైతులు

పొలాలు ముంపునకు గురై దశాబ్దాలు గడుస్తున్నా పరిహారం అందక రైతులు ఉపాధి కూలీలుగా మారిన వైనం కలువాయి మండలంలో దర్శనమిస్తుంది. 1990లో కలువాయి చెరువును సోమశిల దక్షిణ కాలువ క్రింద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేశారు. సోమశిల జలాలతో చెరువును నింపడంతో మండలంలోని రామన్నగారిపాళెం, సీతారాంపల్లె, చింతలపాళెం, మాధన్నగారి పల్లె, వెంకటరామరాజు పేట గ్రామాలకు చెందిన 530 ఎకరాలు ముంపుకు గురయ్యాయి. పొలాలు ముంపు బారిన పడడంతో రైతులు పరిహారం కోసం ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో కుటుంబాలను పోషించుకొనేందుకు రైతులు ఉపాధిహామీ పనులకు కూలీలుగా పోవాల్సినంతగా ఆర్థికంగా చితికిపోయారు. ఇప్పటికే రెండు దశాబ్దాలు గడుస్తున్నదని, జీవిత కాలంలో పరిహారం అందుతుందో లేదోనని కన్నీళ్లపర్యంతం అవుతున్నారు రైతులు.

## బుచ్చిలో దొంగ వస్తువుల వరద

ఇటీవలకాలంలో బుచ్చిరెడ్డిపాళెం పలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన సంగతి తెలిసిందే. జిల్లాలో జరిగిన పలు కేబుల్ వైర్లు, సెల్‌టవర్ల బ్యాటరీలు దొంగతనాలకు బుచ్చికి సంబంధముందని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆ దిశగా విచారించగా ఇలాంటి దొంగిలించిన సామాన్లను బుచ్చిలో వ్యాపారులకు అమ్ముతున్నారని తెలిసి దొంగలను పట్టుకొన్నారు పోలీసులు. సైదాపురంకు చెందిన రాజేష్ సెల్‌ఫోన్ కంపెనీలో పని చేస్తుండేవాడు. అతనికి కనుపర్తిపాడుకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి తదితరులతో పరిచయం ఏర్పడింది. వీరు నెల్లూరు వేదాయపాళెం కేంద్రంగా చేసుకొని జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో గల సెల్‌టవర్ల వద్ద గల బ్యాటరీలను, కేబుల్‌ను దొంగిలించి బుచ్చిలో అమ్మేస్తున్నారు. పోలీసులు ఆ దిశగా దృష్టి సారించడంతో దొంగలు దొరికి పోయారు. 2.50 లక్షల రూపాయలు విలువచేసే 72 బ్యాటరీలు,

### చూసీచూడనట్లు పోలీసు

కేబుల్ వైర్లను పోలీసులు దొంగల ముఠా నుంచి స్వాధీనం చేసుకొన్నారు. దొంగ సామాన్లు కొనే బుచ్చి వ్యాపారులను వదలి పెట్టడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## సిఎం 'భద్రతలో డొల్లతనం'



భద్రతాలోపం కారణంగా వైఎస్ ప్రమాదానపడి మరణించిన తర్వాత కూడా సిఎం భద్రతలో లోపాలు కనిపిస్తున్నాయి. వరద బాధిత ప్రాంతాలకు వెళ్లిన సందర్భంగా సిఎం హెలికాప్టర్ దిగడానికి హెలిపాడ్‌ను లోపభూయిష్టంగా ఏర్పాటుచేశారు. రోశయ్య నంద్యాలలో దిగినప్పుడు హెలికాప్టర్ చక్రాలు బురదలో కూరుకుపోయాయి. తిరిగి హెలికాప్టర్ గాల్లోకి లేవడానికి నానా తిప్పలు పడాల్సి వచ్చింది. అలాగే నంద్యాలలో రోశయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడ రోశయ్య కూర్చున్న సోఫాకిందనే ప్రమాదకరమైన రక్తపింజరపాము కనిపించింది. అదృష్టం కొద్దీ ప్రమాదం ఏదీ జరగలేదు. రోశయ్య సిఎం అయిన దగ్గర నుంచీ కూడా ఆయన భద్రతపై తగిన దృష్టి పెట్టకపోవడం వెనుక ఆంతర్యం ఎవరికీ అంతుబట్టడం లేదు. సాధారణంగా సిఎంకు ఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో వ్యక్తిగత రక్షణను ఏర్పాటుచేయాల్సి వుండగా రోశయ్యకు మాత్రం ఇద్దరు డిఎస్పీస్థాయి అధికారుల్ని నియమించారు. దీనిభావమేమిటో పోలీసు దొరలే చెప్పాలి.

## జగన్ కష్టాలు జగన్‌వి



జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాల్సిందేనంటూ నిన్న మొన్నటిదాకా చొక్కాలు చించుకున్న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్పీలు ఇప్పుడు మొఖం చాటేస్తుండడంతో జగన్‌కు పాలుబోవడం లేదు. వరదల్లో పర్యటించి నగరానికి వచ్చిన జగన్‌కు అపూర్వ స్వాగతం లభిస్తుందని అనుకోగా ఆచరణలో మాత్రం నిరాశే మిగిలింది. జగన్ హైదరాబాదుకు వచ్చి మూడు రోజులవుతున్నా విఐపి సందర్శకుల సంఖ్య మాత్రం చాలా తక్కువగా వుంది. రాష్ట్రంలో ఇప్పట్లో రోశయ్యకు ఢోకా లేదంటూ అధిష్టానం పంపిన సంకేతాలు బాగా పని చేశాయి. పైగా త్వరలో రోశయ్య మంత్రివర్గంలో మార్పులు - చేర్పులు చేస్తారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఎవరికి వారు సర్దుకుంటున్నారు. కొంతకాలంగా కెవిపి ఇంటి దగ్గర సందడి వుండటం లేదు. ఇప్పుడు జగన్ వంతు వచ్చింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఇక జగన్‌కు కష్టాలు తప్పవని గాంధీభవన్‌లో చెవులు కొరుక్కుంటున్నారు.

## 'బ్రాహ్మణి' కోసమేనా?



శ్రీశైలం ప్రాజెక్టులో సామర్థ్యానికి మించి వరద వస్తుందని 18 గంటలకు ముందే కేంద్ర జలసంఘం హెచ్చరించినా నీటిపారుదలశాఖాధికారులు పట్టించుకోకపోవడం వెనుక జగన్‌కు చెందిన బ్రాహ్మణి స్టీల్స్ ప్రయోజనాలున్నాయా? శ్రీశైలం ప్రాజెక్టుకు 18లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని కేంద్ర జలసంఘం ముందుగానే హెచ్చరించింది. దీనికోసం అప్పటికే శ్రీశైలం ప్రాజెక్టులో వున్న నీటిని ఖాళీగా వున్న నాగార్జునసాగర్‌కు విడుదల చేయాలని కూడా జలసంఘం సూచించింది. అయితే జలసంఘం చెప్పినట్లు వరద రాకుంటే శ్రీశైలంలో నీటి నిల్వలు తగ్గుతాయి. అప్పుడు జగన్ బ్రాహ్మణి స్టీల్ ఫ్యాక్టరీకి నీటి సరఫరా కష్టమవుతుంది. దీన్ని ఊహించే సిఎం పేషీలో నీటి పారుదలను చూస్తున్న ప్రత్యేక కార్యదర్శి భాను అడ్డుపడ్డారని సచివాలయంలో గుప్పుమంటోంది. 'భాను' వ్యవహారం తెలిశాక ఆయన్ను వెంటనే సిఎం పేషీ నుంచి రిలీవ్ చేస్తూ ఆగమేఘాల మీద ఆదేశాలు జారీ అయ్యాయి.

## అయ్యో 'రామచంద్రా'!



వైఎస్ వుండగా ఒక వెలుగువెలిగిన కెవిపి.రామచంద్రరావు పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుగా వుంది. వరద ప్రాంతాల్ని చూడటానికి వచ్చిన ప్రధాని మన్మోహన్‌సింగ్ కెవిపిని ఏ మాత్రం పట్టించుకోకపోవడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా తయారైంది. గన్నవరంలో దిగిన ప్రధానికి కెవిపి స్వాగతం పలికాడు. అయితే తిరిగి వెళ్లేటప్పుడు ప్రధాని మాటమాత్రంగానైనా కెవిపిని తన వెంటరమ్మని పిలవలేదు. సరికదా కెవిపి వ్యతిరేక శిబిరంలో వున్న మర్రి శశిధర్‌రెడ్డిని మాత్రం పిలిచి మరీ విమానంలో ఎక్కించుకున్నాడు.

ప్రధాని బసచేసిన రాజ్‌భవన్‌లో కూడా కెవిపికి పరాభవం ఎదురైంది. ప్రధానిని కలిసేందుకు వచ్చిన కెవిపిని రాజ్‌భవన్ గేటు వద్ద పోలీసులు నిలిపివేశారు. అపాయింట్‌మెంట్ లేకుండా లోపలికి అనుమతించేది లేదని ఖచ్చితంగా చెప్పడంతో కెవిపికి ఏమీ పాలుబోలేదు. ఆ తర్వాత లోపలి నుంచి పిలుపువచ్చాక కానీ కెవిపిని వదల్లేదు. పూలమ్మినచోట కట్టెలు అమ్మడం అంటే ఇదేనేమో! పాపం... కెవిపి.

## చిరు 'డల్'



చిరంజీవి పార్టీకి యింకా పురిటి కష్టాలు తీరినట్లు లేదు. కేవలం 'చిరు' మెగా ఆకర్షణ మీద ఆధారపడిన ఆ పార్టీకి యిప్పుడు ఆ ఆశపై కూడా నీళ్లుపడ్డాయి. వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించినప్పుడు తనను చూడటానికి జనం ఎగబడి వస్తారని ఊహించిన 'చిరు'కు జనం నిరాదరణతో చుక్కెదురైంది. అసలే కష్టాల్లో వుంటే మందీ మార్బలాన్ని వేసుకొని వెళ్లి 'ఎలావున్నారు? బాగున్నారా?' అంటూ 'చిరు' పరామర్శించడం జనానికి రుచించలేదు. ప్రజారాజ్యం పార్టీ తరఫున పెద్దగా సహాయ కార్యక్రమాలు చేపట్టకుండానే ప్రజల్లో పాపులారిటీని సంపాదించాలన్న చిరుకు ఆశాభంగం ఎదురుకావడంతో ప్రజారాజ్యం పార్టీకి కొత్త కష్టాలు తెచ్చిపెడతాయని ఆ పార్టీ నాయకులే చెవులు కొరుక్కొంటున్నారు.

## చిక్కడు - దొరకడు



విఠలాచార్య సినిమా 'చిక్కడు - దొరకడు'లా వ్యవహరిస్తున్నాడు కెసిఆర్. ఆ మధ్య కళ్లకు ఆపరేషన్ చేయించుకున్న దగ్గర నుంచి కెసిఆర్ వైఖరిలో కనిపిస్తున్న మార్పుకు టిఆర్‌ఎస్ వర్గాలే బిత్తరపోతున్నాయి. మీడియాతో అంటీ అంటనట్లు వుండే కెసిఆర్ ప్రతిరోజు విలేకరుల సమావేశం పెట్టి బుర్రలు తింటున్నాడు. గతంలో ఎన్టీఆర్, వైఎస్, సోనియాగాంధీలను తిట్టిపోసిన కెసిఆర్ ఇప్పుడు వారిని పొగడ్తలతో ఆకాశానికి ఎత్తేస్తున్నాడు. కోస్తా, రాయలసీమ అంటే పొడగిట్టని కెసిఆర్ ఇప్పుడు స్నేహహస్తం చాస్తున్నాడు. తాను కేవలం తెలంగాణా వాడిని మాత్రమే కాదని, రాష్ట్రం మొత్తానికి చెందిన వాడినంటూ చెప్పుకుంటున్నాడు. ఆ మధ్య దాకా కనీసం నోరు కూడా ఎత్తని కెసిఆర్ గంటలకొద్దీ విలేకరుల సమావేశాన్ని నిర్వహించి తన వార్తలను మొదటి పేజీల్లో ప్రముఖంగా ప్రచురించాలని ప్రాధేయపడుతున్నాడు. కెసిఆర్ ఈ రకంగా మారడానికి వెనుక అసలు కారణం ఏమై వుంటుందబ్బా అంటూ ఆయన పార్టీ వారితోపాటు ఇతర పార్టీల నాయకులు కూడా జుట్టు పీక్కుంటున్నారు. దటీజ్ కెసిఆర్ స్టైల్.




కర్నూలు వరద బాధితులకు నెల్లూరు స్టూడియో ఎన్ రిపోర్టర్ గయాజ్ సేకరించిన వస్తు వాహనాన్ని జెండా వూపి పంపుతున్న ఎస్పీ బి.మల్లారెడ్డి.

# పిల్లల పార్కు వెలవెల - మరుభూమి కళకళ!





పిల్లల పార్కు దుస్థితి.

నగరవాసులకు ఆటవిడుపుగా వుండేందుకు, చిన్నారులకు చక్కని కాలక్షేపాన్ని అందించేందుకు దాతల సహకారంతో ఏర్పాటైంది చిల్డ్రన్స్‌పార్కు. మునిసిపల్ డంపింగ్ యార్డుగా వున్న స్థలంలో ప్రముఖ వ్యాపారవేత్త, వదాన్యుడు జెఎస్‌రెడ్డి సొంత నిధులు వెచ్చించి సుందరంగా తీర్చిదిద్దిన చిన్నపిల్లల పార్కు నేడు దీనావస్థలో వుంది. పచ్చని చెట్ల స్థానంలో ఎండిన చెట్లు, తుప్పుపట్టిన బెంచీలు, పాచిపట్టిన ఫౌంటేన్‌ల నడుమ ముళ్లపొదలతో కళావిహీనంగా తయారై వుంది. మొదట మొదట ప్రభుత్వం ఈ పార్కు నిర్వహణ చూసినా తర్వాత ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించింది. తమాషా ఎంటర్‌టైన్ మెంట్స్ సంస్థతో నిర్వాహకులు దీనిని అధిక మొత్తానికి టెండరువేసి చేజిక్కించుకొన్నారు. ఆనాటి నుంచి దినదిన ప్రవర్ధమానం చెందాల్సిన ఈ పార్కు అధ్వాన్నంగా తయారై పచ్చని పార్కు కాస్త స్వరూపాన్ని మార్చుకొని పాడుబడి పోయింది. క్రొత్తల్లో అందరినీ అలరించిన మ్యూజికల్ ఫౌంటేన్ అతీగతీ లేకుండా వుంది. పిల్లలు, పెద్దలతో కళకళలాడాల్సిన పార్కు కళావిహీనంగా మారడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలకు, వ్యభిచారిణులకు కేంద్రంగా మారడం నగర ప్రజలను ఆవేదనకు గురిచేస్తున్నది. ఇంతగా పార్కు నిర్లక్ష్యానికి గురౌతున్నా అధికారులెవరూ పట్టించుకోక పోవడంతో పార్కు నిర్వాహకులది ఇష్టారాజ్యం అయ్యింది. అధిక ధరలు ప్రవేశ రుసుంగా పెట్టి వసూలు చేయడం మినహా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలూ చేపట్టింది లేదు. చివరకు లైట్లు కాలిపోయి చీకటి రాజ్యమేలుతున్నా పట్టించుకొనే దిక్కులేదు. దాతల వదాన్యతతో లక్షల రూపాయలు వెచ్చించి రూపొందించిన పిల్లల పార్కు పెద్దల నిర్వాకంతో అస్తవ్యస్తంగా మారితే, పెన్నాతీరంలో వున్న మరుభూమి పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా వుండడం సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నది. యాంత్రిక జీవనంలో సేదతీరేందుకు వెళ్లే పార్కు పాడుబడితే, మనిషి శాశ్వత నిద్రలోకి, తిరిగిరాని లోకాలకు చేరుకొనే స్థలంలో తివాచి పరచినట్లు వుండే గడ్డి, ఏపుగా పెరిగిన చెట్లతో ఎటుచూసినా పచ్చదనం పరదాలా కప్పివుండడం విభిన్నమైన వాతావరణానికి, ఆనందం, ఆవేదన కలగలిసిన మనసులకు సాక్షాత్కారంగా మారింది.





మరుభూమి ఆహ్లాదకరం.

## ట్రంకు రోడ్డు కబుర్లు

### భలే దొంగలు



కప్పరాళ్లతిప్ప దొంగలు దేశీయంగా పేరుగాంచిన చోర శిఖామణులు. కానీ గతవారం ఐదవ నంబర్ జాతీయ రహదారిపై చేసిన దొంగతనం వీరి పేరిట వున్న రికార్డుకు మచ్చ తెచ్చింది. రాష్ట్రంలో పేరుగాంచిన ఎస్‌ఆర్‌ఎంటి ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ కంటైనర్ సరకుతో కుప్పం నుంచి విజయవాడకు బయలుదేరింది. బోగోలు మండలం గౌరవరం దాబా వద్ద రోటీలను తినను డ్రైవర్ కంటైనర్‌ను ఆపుతుండగా తిప్ప దొంగలు కత్తులు చూపించి ఈ వాహనాన్ని తమతో తీసుకెళ్లిపోయారు. డ్రైవర్ ఈ విషయాన్ని తమ సంస్థకు ఫోను ద్వారా తెలియజేశాడు. వారి ఫిర్యాదు మేరకు శోధనకు రంగంలో దిగిన కప్పరాళ్లతిప్ప పోలీసులు ముంగమూరు చెరువు దగ్గర ముందర చక్రాలు విప్పి జాకీలపై నిలబెట్టి వుండిన కంటైనర్‌ను చూసి విస్తుపోయారు. తిప్పదొంగలు కంటైనర్‌లో సరకును వదలి టైర్లకోసం ఈ దొంగతనం ఎందుకు చేశారబ్బా అని తలలు పట్టుకొని కూర్చొన్నారు.

### జగన్ సిఎం అయితేనే రుణాలు!



ఈ మధ్య జగన్‌ను సిఎం చేయకపోతే అండపిండ బ్రహ్మాండం చేస్తామని పార్టీ అధిష్టానాన్ని హెచ్చరించిన ఆనం సోదరులు ఇప్పుడు తమ రూటు మార్చారు. వైఎస్ వారసునిగా ముఖ్యమంత్రి పీఠమెక్కిన కొణిజేటి రోశయ్య పాత ప్రభుత్వ పథకాలేవీ రద్దు చేయకపోయినా అవి రద్దయిపోతాయని జనాన్ని గత్తర పెడుతున్నారు. గతవారం నెల్లూరు పొదలకూరు రోడ్డులోని హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పొదుపు మహిళల బ్యాంకు లింకేజి మీటింగుకు నెల్లూరు మేయర్ నందిమండలం భానుశ్రీ, జిల్లా ప్రణాళికా బోర్డు సభ్యుడు ఆనం జయకుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలను చూసిన ఈ ఇద్దరు నేతలు వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రి అయితేనే పొదుపు సంఘాలకు రుణాలు, గ్రాంటా మంజూరవుతాయని లేకుంటే రావని గద్దించి మరీ చెప్పారు. ఈ మాటలు నిజమనుకొని మీటింగ్ ముగిశాక దారి పొడుగునా మహిళలు ముఖ్యమంత్రి రోశయ్యను శాపనార్థాలు పెట్టారు. ఇళ్ల ముందు మీటింగులు పెట్టుకొని మరోసారి రోశయ్యను తిట్టరాని తిట్లు తిట్టారు. మొత్తానికి రోశయ్యను తాము తిట్టకుండా నెల్లూరు మహిళల చేత ఆనం బ్రదర్స్ తెలివిగా తిట్టిస్తున్నారుకదూ!

### రచ్చబండపై మేకపాటి బ్రదర్స్!



చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ఆ తర్వాత నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గంలోని నాగినేనిగుంట గ్రామానికి రావాల్సిన వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విధిరాతకు తలవంచాల్సి వచ్చింది. ఆ తర్వాత వైఎస్‌కు ఇష్టమైన 'రచ్చబండ' కార్యక్రమాన్ని నిర్వహించను ఏ మంత్రి, ఎమ్పీ, ఎమ్మెల్యే సాహసించలేదు. కానీ ఆది నుంచి వైఎస్‌ను విపరీతంగా అభిమానించే నెల్లూరు ఎమ్పీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు ఈ వారంలో రచ్చబండ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాగినేనిగుంట, సింగంపల్లి, బాట, దాచోలు, బ్రాహ్మణపల్లి, కంపసముద్రం, కృష్ణాపురం, బూదవాడల్లో ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారమార్గాలు చూపారు. రచ్చబండ వైఎస్ స్మృతిలో మెదిలిన గొప్ప కార్యక్రమమని ఎమ్పీ రాజమోహన్‌రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు.

### పోలీసులకన్నా కుక్కలు నయం



ఈ మాటలంది ఎవరో కాదు నెల్లూరు ఎస్పీ బి.మల్లారెడ్డి. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అంత్యక్రియల సందర్భంగా వేంపల్లె క్రాస్ రోడ్డులో ట్రాఫిక్ విధుల నిర్వహణలో పోలీసులను నమ్ముకొని విఫలమై షోకాజ్ నోటీసునందుకొన్నారీయన. అప్పటినుంచి నెల్లూరులో బేషుగ్గా పనిచేస్తున్న డాగ్‌స్క్వాడ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు మల్లారెడ్డి. విఐపిల పర్యటనల్లో పోలీసుల తనిఖీలకన్నా జాగిలాల చేత తనిఖీ చేయిస్తే భద్రత విషయంలో ఢోకా వుండదంటున్నారు. పనితీరు విషయంలో పోలీసుల కన్నా జాగిలాలే బ్రహ్మాండమంటున్నారీ పోలీసు దొరగారు. కాదనగలమా?

# రాజకీయ చక్రబంధంలో పడుగుపాడు పంచాయితీ!

కోవూరు మండలం పడుగుపాడు గ్రామపంచాయితీకి రాజకీయ గ్రహణం పట్టుకుంది. ఈ పంచాయితీకి ఎటువంటి నిధుల కొరత లేకున్నా రాజకీయ వివాదంలో చిక్కుకుంది. దీంతో గ్రామ పంచాయితీలో పరిపాలన సవ్యంగా జరగడం లేదు. గ్రామ పంచాయితీకి పాలకవర్గం వున్నా కూడా మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలోనే అన్ని పనులు చేపట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. త్రాగునీటి కొళాయి పన్నులను కూడా మాజీ సర్పంచ్ బృందం వసూలు చేస్తుంది. గ్రామస్తులు ఎవరైనా నూతనంగా కొళాయి కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే కూడా మంజూరు చేయలేని పరిస్థితి ఇక్కడ వుంది.

ఈ పంచాయితీలో 13వేలకు పైగా జనాభా, 10వేల 500 మంది ఓటర్లు వున్నారు. ప్రతి సంవత్సరం ఇంటి పన్నుల రూపంలో 13 లక్షలు, ఎస్ఎఫ్‌సి నిధులు లక్ష, 12వ ఆర్థిక సంఘం నిధులు మరో రెండు లక్షల రూపాయలు మంజూరవుతుంటాయి. ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులతో గ్రావెల్ రోడ్లు, బోర్‌వెల్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే ఈ పంచాయితీలో త్రాగునీటి సమస్య ప్రధానంగా వుంది. ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. ఆర్థిక పరిపుష్టి బాగానే వున్నా రాజకీయ వివాదాల కారణంగా ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించలేక పోతున్నారు.

2003 సంవత్సరంలో కోటి రూపాయలు త్రాగునీటి పథకానికి కేటాయించడం జరిగింది. పైలట్ ప్రాజెక్టు మంజూరై ఇప్పటికి దాదాపు ఆరు సంవత్సరాలు గడుస్తున్నా దీని నిర్మాణం అసంపూర్తిగానే మిగిలి వుంది. పైలట్ ప్రాజెక్టు నిర్మాణం కోసం అప్పటి సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీనే ఇప్పటికీ కొనసాగుతుంది. ప్రస్తుత సర్పంచ్‌కు దాని గురించి ఎటువంటి సమాచారం లేదు. అప్పటి సర్పంచ్ మల్లిఖార్జున రెడ్డి కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఈయన తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి. ప్రస్తుత గ్రామపంచాయితీ సర్పంచ్ వనమ్మ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. సర్పంచ్ మహిళ కావడం, రిజర్వేషన్ కోటా కింద ఎన్నిక కావడం వలన ఈమెకు పరిపాలన గురించి అధికారులు, సిబ్బంది సహాయసహకారాలు అందివ్వడం లేదు. పైలట్ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీర్లు కూడా ఈ పథకం పూర్తయ్యేందుకు ఏమి చర్యలు తీసుకున్నారో తెలియడం లేదు. ఈ క్రమంలో పంచాయితీలో జరిగిన పనులు, చేపట్టాల్సిన పనులపై సర్పంచ్, కార్యదర్శి వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.



పడుగుపాడు పంచాయితీ కార్యాలయం.



### పైలెట్ ప్రాజెక్ట్‌ను పూర్తిచేయాలి!

గ్రామపంచాయితీకి మంజూరైన త్రాగునీటి పైలెట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేస్తే ప్రజల దాహార్తిని తీర్చవచ్చు. ఈ పథకం మంజూరై దాదాపు ఆరు సంవత్సరాలు కావస్తుంది. నిధులు చాలలేదంటూ కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడం లేదు. జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ విషయాన్ని అనేక దఫాలు తీసుకెళ్లడం జరిగింది. మాజీ సర్పంచ్ ఛైర్మన్‌గా ఏర్పాటుచేసిన కమిటీ కొనసాగడం ఇబ్బందికరంగా వుంది.

– వనమ్మ, సర్పంచ్



### నిబంధనల ప్రకారమే కమిటీ కొనసాగింపు!

పైలెట్ ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో మాజీ సర్పంచ్ ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త సర్పంచ్ ఎన్నికైనప్పటికీ పాత సర్పంచ్‌నే కొనసాగించాలని నిబంధనల్లో వుంది. దీంట్లో ఎటువంటి రాజకీయ వివాదాలు లేవు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాక పోవడం వల్ల పంచాయితీలో త్రాగునీటి సమస్య వుంది. ప్రాజెక్టు పూర్తిచేసిన తర్వాత నిర్వహణ బాధ్యతలను కూడా కమిటీ చూడాల్సి వుంటుది.

– షేక్ సాదిక్, పంచాయితీ కార్యదర్శి

అవినీతి కథ

# కొళాయి కనెక్షన్లు ఇవ్వడంలో కిరికిరి!

**నెల్లూరు నగరంలోని పేదప్రజలు 1200 రూపాయలు డిపాజిట్‌గా కడితే కొళాయి కనెక్షన్ ఇస్తామని పాలకులు, అధికారులు ఘనంగా ప్రకటించారు. కాని వాటర్ వర్క్స్ సిబ్బంది తమకు లంచమిచ్చిన వారికే కనెక్షన్లు ఇస్తూ ముందుకు సాగిపోతున్నారు.**



అవినీతికి కేంద్ర బిందువైన మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం.

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గం వుదాసీనత, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా క్రింది స్థాయి సిబ్బంది కొళాయి కనెక్షన్‌లు ఇచ్చేందుకు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం లోపించడంతో ఎవరు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. మరోప్రక్క నగర ప్రజల అవసరాలను ఆసరా చేసుకొని వేలాది రూపాయలు కొళాయి కనెక్షన్‌ల కోసం వసూలు చేసుకుంటున్నారు. ఇదేమిటని అడిగేవారు లేకపోవడంతో వీరి అవినీతి, అక్రమాలకు అంతు లేకుండా పోతోంది.

నగరంలోని పేద ప్రజలకు 1200 రూపాయలకు కొళాయి కనెక్షన్ మంజూరు చేయాలని కార్పొరేషన్ అధికారులు నిర్ణయించారు. దీంతో నగరంలో ఎక్కువ మంది కొళాయి కనెక్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకొన్నారు. కార్పొరేషన్‌కు 1200 రూపాయలు చెల్లించినవారు పైపులను కొనుగోలు చేసుకుంటే కార్పొరేషన్ సిబ్బంది మెయిన్ పైపు నుంచి కనెక్షన్ ఇవ్వాల్సి వుంటుంది. ఇందుకు లబ్దిదారుల నుంచి ఎటువంటి ఫీజు వసూలు చేయకూడదు. అయితే ఇక్కడ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా పనులు జరుగుతున్నాయి. కొళాయి కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఒక్కో లబ్దిదారుడి వద్ద 3వేల నుండి 5వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారు వాటర్‌వర్క్స్ సిబ్బంది.

నిబంధనల ప్రకారం కొళాయి కనెక్షన్‌ను దరఖాస్తు చేసుకొన్న లబ్దిదారుల సీనియార్టీని ప్రాతిపదికగా ఇవ్వాల్సి వుంటుంది. అయితే అలా కాకుండా ఎవరు ముందుగా సిబ్బంది డిమాండ్ చేసిన నగదును ముట్టచెబుతారో వారికి కనెక్షన్ ఇస్తున్నారు. సిబ్బంది డిమాండ్ చేసిన నగదును ఇవ్వని వారు నెలలు తరబడి కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్నా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప కొళాయి కనెక్షన్ మాత్రం ఇవ్వడం లేదు. విసుగు చెందిన లబ్దిదారులు కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు విన్నవించుకున్నా ఎటువంటి ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు.

పేద ప్రజలకు తక్కువ ఫీజులకే కొళాయి కనెక్షన్ ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం అవినీతికి అలవాటు పడిన సిబ్బంది చర్యల కారణంగా నెరవేరకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. నగరంలో పొదలకూరు రోడ్డు, పద్మావతి సెంటర్, సారాయి అంగడి సెంటర్, భక్తవత్సలనగర్, వెంగళరావునగర్, కొండాయపాళెం, ఉమ్మారెడ్డిగుంట తదితర ప్రాంతాలలో త్రాగునీటి పైపులైన్లను ఇటీవల అధికారులు విస్తరింప చేశారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు కొళాయి కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకొన్నారు. కార్పొరేషన్‌కు చెల్లించిన నగదును జమ చేసి నెలలు గడిచిపోతున్నా కొళాయి కనెక్షన్ మాత్రం ఇవ్వడం లేదు.

కార్పొరేషన్ అధికారులు సూచించిన విధంగా కాకుండా సిబ్బంది స్వంతంగానే కొన్ని కొళాయి కనెక్షన్‌లు ఇస్తున్నారన్న ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. ఒక్కో ప్రాంతంలో అధికారికంగా పది కనెక్షన్‌లు వుంటే అనధికారికంగా 20 కనెక్షన్‌ల వరకు వుంటున్నాయి. ఎవరు ఎక్కువగా ముడుపులు ఇస్తే వారికి అధికారులకు తెలియకుండానే కనెక్షన్‌లు ఇచ్చేస్తుంటారు. ఈ విషయం పైస్థాయి అధికారులకు తెలిసినా కూడా చూసీ చూడనట్లుగా పోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు అధికారికంగా ఎన్ని కొళాయి కనెక్షన్‌లు వున్నాయి అనధికారికంగా ఎన్ని వున్నాయి? అన్న సమాచారం అధికారుల వద్ద లేదు.

పేద ప్రజలకు ఇస్తున్న కొళాయి కనెక్షన్‌ల విషయంలో క్రిందిస్థాయి సిబ్బంది అవినీతి, అక్రమాలకు పాల్పడడం వలన పాలకవర్గం, అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ కార్పొరేషన్, కమిషనర్ స్పందించి కొళాయి కనెక్షన్‌ల మంజూరు చేస్తున్న వైనంపై దృష్టి సారించి పూర్తిస్థాయి విచారణ చేయాల్సిన అవసరం వుంది.

# జగడానికి జగన్ జంకు



వైఎస్ జగన్ మరొకసారి రాజకీయ నిప్పు రాజేశాడు. కర్నూలు వరదల పుణ్యమా అని రెండు వారాలపాటు నిశ్శబ్దంగా వుండిపోయిన ఆయన, 12వతేది ఉదయం మళ్లీ హైదరాబాదుకు వచ్చి కలకలం సృష్టించాడు. తనను ముఖ్యమంత్రి చేయాలన్న అభిలాషను మరొకసారి తెర మీదకు తెస్తున్నాడు. మొదటిరోజు పెద్దగా స్పందన లేదు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఆయనకు స్వాగతం చెప్పడానికి ఒక్క కెవిపి రామచంద్రరావు మాత్రమే వెళ్లారు. ఆరేడు మందికి మించి ఎమ్మెల్యేలు వచ్చి కలవ లేదు. ఆ నీరవ స్థితిని గమనించిన జగన్ శిబిర నిర్వాహకులు, ప్రభుత్వ విప్ కొండు మురళి ఇంట్లో ఒక సమావేశం పెట్టి, దానికి మీడియాలో ప్రచారం కల్పించారు. మహారాష్ట్ర ఎన్నికలు ముగిశాయి కాబట్టి జగన్‌ను అధిష్టానం ఢిల్లీ పిలిపిస్తుందని, ముఖ్యమంత్రి పదవి పళ్లెంలో పెట్టి అందిస్తుందనే ప్రచారం కల్పించారు. దానితో జగన్ వద్దకు పోదామా వద్దా అన్న సందేహంతో వుండిన ఎమ్మెల్యేలందరూ, ఎందుకైనా మంచిది ఒకసారి అటు వెళ్లి వద్దామని పాలోమంటూ కదలి వచ్చారు. జగన్ వద్ద వీరవిధేయత ప్రదర్శించడానికి ఆవేశపూరితంగా మాట్లాడారు.

అయితే ఎవరెంత రెచ్చగొట్టినా రెచ్చి పోవడానికి జగన్ సిద్ధంగా వున్నట్లు కన్పించడం లేదు. అధిష్టానంతో జగడం పెట్టుకొంటే తనకే నష్టం అన్న ఆలోచనలో వున్నారాయన. ముఖ్యమంత్రి పదవి మీద ఎంత మక్కువ వున్నా, అధిష్టానాన్ని మచ్చిక చేసుకొని సంపాదించాల్సిందే తప్ప, పేచీతో ఒరిగేది లేదన్నది జగన్ ఆంతర్యమని చెప్తున్నారు. రోశయ్య పూర్తి కాలం ముఖ్యమంత్రిగా వుంటారని వీరప్ప మొయిలీ వంటి తమ విధేయులు కూడా ప్రకటనలు చేసినప్పటికీ, జగన్‌లో ఇంకా ఆశ కొట్టు మిట్టాడుతున్నది. ఎమ్మెల్యేలలో ఇప్పటికీ దాదాపు 120 మంది వరకు తనకు అనుకూలంగా వున్నారన్నది జగన్ శిబిరం అంచనా. తన కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడే వారి సంఖ్య పాతిక ముప్పై వరకు వుంటుందని; మిగతావారు, తాను ముఖ్యమంత్రి అవుతాననే సంకేతాలు వస్తే తనతోనే వస్తారని జగన్ అభిప్రాయం.

మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రిత్వ మార్పు వ్యవహారం చూస్తామని అధిష్టానం ఎప్పుడూ చెప్పలేదు. కానీ జగన్ శిబిరంలో ఆ ఆశ వుంది. అందువల్లనే అక్కడ పోలింగ్ ముగియగానే ఈ గొడవ మొదలు పెట్టారు. సిఎల్పీ సమావేశం పెట్టాలని అధిష్టానం మీద ఒత్తిడి తెస్తే, ఆ సమావేశంలో మెజార్టీ ఎమ్మెల్యేల చేత జగన్ అనుకూలంగా తీర్మానం చేయించవచ్చునన్నది వీరి వ్యూహం. సోనియా గాంధీ గత పదేళ్లుగా ఏ రాష్ట్రంలో కూడా స్థానికంగా బలం కల్గిన నాయకులను కాదని వేరొకరికి అవకాశం ఇచ్చిన సాదృశ్యం లేదు కాబట్టి, ఇక్కడ సిఎల్పీలో తమ మెజార్టీ రుజువు చేస్తే కాదనలేదన్నది వారి ఆశ.

## మంత్రి కంటే మిన్న




వివేకాకు భానుశ్రీ పిచ్చి ఎంతగా ముదిరిందంటే, జిల్లా మంత్రి, తన తమ్ముడిని కూడా ఆమె కోసం అవమానించడానికి వెనుకాడడం లేదు. కార్పొరేషన్ ఆఫీసు శంఖుస్థాపన శిలాఫలకం మీద భానుశ్రీ పేరు క్రింద రామనారాయణరెడ్డి పేరు చెక్కించారు. ఆయన్ను ఏమీ అనలేని బలహీనతతో రామనారాయణరెడ్డి ఆ అవమానాన్ని తన మనసులోనే దిగమింగుకొన్నాడు.

## భానుశ్రీ ఆస్తుల చిట్టా

4వ పేజీ కొరవ

చేసి వున్నాడట. వురామారిగా లెక్కకట్టినా వీటి విలువ వంద కోట్ల రూపాయలు దాటుతున్నది. ఇవన్నీ 2004 ఎన్నికల తర్వాత కొనుగోలు చేసినవే కావడం గమనార్హం. వివేకా ప్రాభవం అవధులు మీరింది అప్పటి నుంచే కదా? వీటన్నిటినీ ఒక జాబితాగా తయారు చేసి, రిజిష్టర్ ఆఫీసులో పత్రాల నకలు తీసుకొని, ఎసిబి డైరెక్టర్ జనరల్‌కు ఫిర్యాదు చేయాలని రాజీవ్ భవన్ కాంగ్రెస్ వాదులు నిర్ణయించారు. భానుశ్రీ పేద కుటుంబం నుంచి వచ్చిన మహిళ. ఆమె భర్త ఒక సాధారణ విద్యుత్‌శాఖ అధికారి. ఐదేళ్లలో వంద కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టే వ్యాపారాలు వారేమీ చేయలేదు. ఇవన్నీ నెల్లూరు నగర ప్రజలను దోచుకొని సంపాదించినవే. నగరంలో ఎవరు బ్రాందీషాపు పెట్టాలన్నా భానుశ్రీకి 10 శాతం వాటా ఇవ్వాలని ఎమ్మెల్యే ఆజ్ఞ. ఎవరు అపార్టుమెంటు కట్టినా దానిపైన వేసే పెంట్‌హౌస్ తనకు కానీ, తన ప్రియ నెచ్చలి భానుశ్రీకి కానీ ఇవ్వాలన్నది కూడా ఆయన ఉత్తర్వు. అట్లా ఇవ్వ కుంటే ప్లాన్ ప్రకారం లేదని ఆ భవంతులను మునిసిపల్ అధికారుల చేత కూలగొట్టించడం వారికి అలవాటు. బెదరింపులతో, దౌర్జన్యంతో కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఈ దుర్మార్గాలన్నీ బయటపెట్టి, అవినీతి నిరోధకశాఖ దర్యాప్తు కోరతామని రాజీవ్‌భవన్ నిర్వాహకులు శపథం చేస్తున్నారు. వారు అన్నంత పనీ చేస్తారని భయపడిన వివేకా, గత మూడు రోజులుగా వారిలో కొందరిని ప్రసన్నం చేసుకోవడానికి దారులు వెతుకుతున్నారు. రాయబారాలు పంపుతున్నారు. అయితే, రాజీవ్‌భవన్ బృందం కొరకరాని కొయ్యలతో సమానంగా వుంది ఇప్పటివరకు. ఆయన బేరసారాలు వారి వద్ద ఫలించేట్లు కన్పించడం లేదు. ఈ అవినీతి కథ ఏ కంచికి చేరుతుందో వెండి తెర మీద వేచి చూద్దాం.


పూర్తిగా దంతములులేని వారికి సైతం ఫిక్స్‌డ్ పళ్లు



పూర్తిగా దంతములు లేనివారికి ఫిక్స్‌డ్ దంతములను అమర్చే అత్యాధునిక డెంటల్ ఇంప్లాంటేషన్‌ను అనుభవజ్ఞులైన ప్రఖ్యాత దంత వైద్య నిపుణులు డాక్టర్ నారాయణరెడ్డి ఇప్పుడు నెల్లూరులోనే నిర్వహించుచున్నారు.

అమెరికా తదితర పాశ్చాత్య దేశాలలో నిర్వహించే ఈ పద్ధతి నెల్లూరులో డా॥ నారాయణరెడ్డి హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో అమర్చుకొనే సౌకర్యం కలదు.



రాష్ట్రప్రభుత్వ రెవెన్యూ జ్యుడీషియల్, పోలీసు, ఉపాధ్యాయ, ఇంజనీరింగ్ మరియు వివిధ విభాగములలోని ఉద్యోగులకు శుభవార్త!

Reimbursement (Proceedings No: 10163/LC.B/2008)



ఇప్పుడు DNR DENTAL HOSPITAL పొగతోట నందు వివిధ రకములైన ఆధునిక దంత చికిత్సలను పొందినచో అన్ని ఖర్చులను గవర్నమెంటుచే తిరిగి పొందు సదుపాయము కలదు.

ఈ సదుపాయము ద్వారా చికిత్సలు :

- ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట
- రూట్‌కెనాల్ చికిత్స
- ఫిక్స్‌డ్ క్లిప్పింగులు

ఈ సదుపాయము ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు గలదు.

-: సంప్రదించండి :-

DNR

డా॥ డి.నారాయణరెడ్డి, MDS.,
డెంటల్ ప్రోస్థటిక్ ఇంప్లాంట్ స్పెషలిస్ట్
డా॥ డి.లలిత, MDS.,

DNR అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్

వెంకటరమణహోటల్ ప్రక్కవీధి, మానసా ప్లాజా, పొగతోట, నెల్లూరు. ఫోన్: 2301346 సెల్: 9000933199

పోలవరం టెండర్

# జగన్‌ను పాతర వేసిందా?



పోలవరం ప్రాజెక్ట్ టెండర్ల విషయంలో కెవిపి రామచంద్రరావు పోషించిన పాత్ర సోనియాగాంధీకి తీవ్ర ఆగ్రహం తెప్పించిందని వినికిడి. వైఎస్ హెలికాప్టర్ ప్రమాదం జరిగిన సెప్టెంబర్ 2తేది ఈ ప్రాజెక్ట్ టెండర్లను వెబ్ సైట్‌లో పెట్టవల్సి వుండింది. హెలికాప్టర్ అదృశ్యమైందన్న వార్తతో రాష్ట్రమంతా తీవ్ర సంచలనం రెగిన సమయం కాబట్టి, ఇరిగేషన్ అధికారులు దాన్ని పక్కన పెట్టారు. అయితే ఆ రోజు రాత్రి పొద్దు పోయిన తర్వాత అధికారులను పిలిపించి, ఆ టెండర్‌ను త్వరగా ఆన్ లైన్‌లో పెట్టండని ఆదేశించాడట కెవిపి. అప్పటికి వైఎస్ సజీవంగా వున్నాడన్న ఆశలు జనంలో అంతరించి పోయి, విషాదకర పరిస్థితులు నెలకొని వుండినాయి. వైఎస్ అభిమానులు తీవ్ర ఉద్విగ్నంతో అన్నం నీళ్లు మానేసి, టివి ఛానళ్లకు అతుక్కొని వుండిపోయారు. సెక్రటరియేట్‌లో గంభీర వాతావరణం నెలకొన్నది. చీఫ్ సెక్రటరీతో సహా అధికారులు, మంత్రులు నిద్రాహారాలు మాని ఆ రాత్రంతా సెక్రటరియేట్‌లోనే మకాం చేశారు. ఇంత విషాద పరిస్థితులలో ఒక ప్రాజెక్ట్ టెండర్ కోసం కెవిపి ఆసక్తి ప్రదర్శించడం సోనియాగాంధీకి వెగటు పుట్టించిందట.

ఈ టెండర్ వెనుక చాలా పెద్ద కథ వుంది. అన్ని జలయజ్ఞం ప్రాజెక్టుల వలెనే దీనికి మూడేళ్ళ క్రితం టెండర్లు పిలిచారు. అయితే కేంద్రం నుంచి అనుమతి రాకపోవడం, స్థానికంగా గిరిజనుల నుంచి ప్రతికూలత వ్యక్తం కావడం, ఒరిస్సా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాలు అభ్యంతరాలు చెప్పడం వంటి కారణాల వల్ల పనులు జరగలేదు. ఇపిసి టెండర్ నియమాల ప్రకారం, ఏ కాంట్రాక్టర్ అయినా నిర్ణీత కాలవ్యవధిలో పనిచేయకుంటే పెద్ద మొత్తం పెనాల్టీ విధించాలి. ఒకవేళ వారిని తొలగించి, వేరొకరికి పని అప్ప చెప్పవల్సి వస్తే పెరిగిన ఖర్చును పాత కాంట్రాక్టర్ నుంచి వసూలు చేయాలి. కానీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాత్రం, ఒక పథకం ప్రకారం, పోలవరం కాంట్రాక్టర్లను పిలిపించి, ఒక ఒప్పందం చేసుకొన్నాడు. వారు పనుల నుంచి వైదొలగేట్లు, అందుకు పరిహారంగా వారికి 450 కోట్ల వరకు పారితోషికం ఇచ్చేట్లు, భవిష్యత్తులో వారు ఏ కోర్టు కేసులూ వేయకుండా వుండేట్లు ఒప్పందం కుదుర్చుకొని, పాత టెండర్లను రద్దు చేశారు. ఆ వెంటనే కొత్త టెండర్ల ప్రక్రియ మొదలుపెట్టాడు. అయితే పాత, కొత్తల మధ్య పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఖర్చు అంచనాను 3500 కోట్ల నుంచి ఒకేసారి 9వేల కోట్లకు పెంచారు. విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని కూడా ఇదే టెండర్‌తో జత చేశారు. అది చట్ట విరుద్ధమని అధికారులు చెప్పినా విన్పించుకోలేదు. కొత్త టెండర్ తనకనుకూలురైన కంపెనీలు మాత్రమే వేస్తాయని, ఏ ఇతర కాంట్రాక్టర్ కూడా అందులో పాల్గొనడానికి లేదని ఆంక్ష విధించారు. నిర్మాణ ఖర్చులో పెరిగిన వేల కోట్ల రూపాయలను తన వారికి పంచి పెట్టడానికి వేసిన పథకం ఇది. దీనిపై వైఎస్ బ్రతికి వుండగానే సోనియాగాంధీకి ఫిర్యాదు వెళ్లింది.

ఈ టెండర్లలో అన్ని వేల కోట్ల రూపాయల

కొరవ 14వ పేజీలో

● జైపాల్ సలహా, జెసి ప్రయత్నం

# జారుకొంటున్న ఎమ్మెల్యేలు

జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్న పట్టుదలతో ఒక వర్గం ఎంతకైనా తెగించడానికి సిద్ధపడుతుంటే, ఆయనకు ఆ అవకాశం లేకుండా చేయడానికి మరొకవర్గం బాహాటంగానే తమ ప్రయత్నాలను ప్రారంభించింది. ఈ వర్గానికి ప్రధాన నాయకుడు జెసి.దివాకర్‌రెడ్డి. జగన్ ముఖ్యమంత్రిత్వం పట్ల అధిష్టానం అనుకూలంగా లేకపోయినా, ఎమ్మెల్యేలందరూ ఆయన పక్కనే వున్నట్లు కన్పిస్తే, ఏ క్షణంలోనైనా అధిష్టానం మనసు మార్చవచ్చు కాబట్టి, తమ వర్గానికి ఎమ్మెల్యేలున్నారన్న అభిప్రాయం కల్పించాలన్నది జెసి వ్యూహం. సీనియర్లను మినహాయిస్తే, జగన్‌కు వ్యతిరేకంగా బహిరంగంగా బయటపడి మాట్లాడుతున్న ఏకైక కాంగ్రెస్ నాయకుడు ఆయన ఒక్కడే కావడం గమనార్హం. ఆయన చేస్తున్న ఈ ప్రయత్నానికి మంచి స్పందన లభిస్తున్నదని వినికిడి.

కడప జిల్లా నాయకుడు, వైఎస్ నిరాదరణకు గురై, గత ఆరేళ్లుగా తీవ్రమైన నిరాశ నిస్పృహలతో వేగిపోతున్న డిఎల్.రవీంద్రరెడ్డి ఈ విషయంలో చొరవ చూపుతున్నారు. కడప జిల్లాకే చెందిన వీరశివారెడ్డిని ఆయన ఇప్పటికే జగన్ వ్యతిరేక కూటమిలో చేర్చాడని; అదే జిల్లాకు చెందిన మంత్రి అహ్మదుల్లాను కూడా మచ్చిక చేశాడని తెలుస్తున్నది. ప్రకాశం జిల్లాకు చెందిన మహీధర్‌రెడ్డి మరొక ఇద్దరిని జగన్ వ్యతిరేక కూటమిలో చేర్చాడని చెప్తున్నారు. ఉగ్ర నరసింహారెడ్డి వారిలో ఒకడు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దగ్గరి బంధువు. ఆయన వల్ల కోట్ల రూపాయల ఆర్థిక లాభం మంత్రిపదవి కూడా పొందిన బాలినేని వాసు సైతం మౌనంగా వున్నప్పుడు, నువ్వెందుకు వీరావేశం ప్రదర్శించడమని ఉగ్ర నరసింహారెడ్డికి నచ్చ చెప్పాడట మహీధర్‌రెడ్డి. అదే జిల్లాకు చెందిన కృష్ణమోహన్ అనే మరొక శాసనసభ్యుడిని కూడా తటస్థుడిగా మార్చడంలో మహీధర్‌రెడ్డి సఫలీకృతుడైనాడట. దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఇప్పటికే తటస్థుడి పాత్ర పోషిస్తున్నాడు.

ఇట్లా ప్రతి జిల్లాలో ఇద్దరు లేదా ముగ్గురినైనా జగన్ భజన చేయకుండా నిలువరించాలన్నది జెసి దివాకర్‌రెడ్డి ప్రయత్నం. మర్రి శశిధర్ రెడ్డి, పిజెఆర్ తనయుడు విష్ణు, జానారెడ్డి తదితరులు కూడా ఇదే పనిలో వున్నారు. పిసిసి అధ్య

కొరవ 14వ పేజీలో







Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.